# క్రైం కౌంటర్

website:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 143 శనివారం 07-03-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349






## పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు.

నిర్వాహకులు కమతం వెంకటేశ్వరి, వెంకటేశ్వరరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తమ్మర బండపాలెం. మార్చి 06 ( గురునాథం జిల్లా బ్యూరో )
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామంలో కమతం వెంకటేశ్వరి, వెంకటేశ్వరరావు గృహమునందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

అంతకుముందు స్థానిక మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని ప్రార్ధనలు చేశారు.

ఈ కార్యక్రమంలో కమతం వేంకటేశ్వరి, వెంకటేశ్వరరావు, కనగాల శ్రీధర్, కోదాటి నరసింహరావు, కోదాటి కృష్ణయ్య, బత్తినేని కోటేశ్వరరావు, పుట్టబంతి శిరీష ఎల్లయ్య, బోడ చంద్రమోహన్, సిద్ధల వెంకటరమణ, గోరే, ఆళ్లూరి వెంకటేశ్, చిన్నం జాన్ బాబు, నశీర్, కొమ్ము రాంబాబు, షేక్ రఫీ, సొంద్ మియా, మీరా, షేక్ సైదాబీ, మరియు ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ లో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేయాలీ.

- విద్యార్థుల నమోదు లో భాగ స్వాములు కావాలీ.
- కోదాడ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- పాఠశాల లు లేని వార్డుల్లో పాఠశాల లు ఏర్పాటు చేయాలి.
- టీఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్.
- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు కు యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో అభినందన.




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 06 ( గురునాథం జిల్లా బ్యూరో)
కోదాడ లో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేయాలనీ టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణం లో ఇటీవల కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే బడి-బాట లో విద్యార్థుల నమోదు లో భాగ స్వాములు కావాలని కోరారు.

కోదాడ పట్టణం లో మౌలిక సదుపాయాలు రోడ్లు , ఫుట్ పాత్,మంచి నీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలనీ కోరారు.పాఠశాల లు లేని వార్డుల్లో ప్రి ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేసారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహాకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జ్యోతి, పూర్వ జిల్లా అధ్యక్షుడు ఆర్. ధన మూర్తి, పూర్వరాష్ట్ర కార్య వర్గ సభ్యులు కే.ఏ. మంగ, ఆడిట్ కమిటీ సభ్యులు టి. ఎ. జనార్ధన్, జెవివి రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సనత్ కుమార్, హమీద్, మండలాల బాధ్యులు మండవ ఉపేందర్, బాబు, వీరన్న, సైదులు, శక్రూ, నరసింహరావు, రామ దాసు, గోపయ్య, తోడెటి బాబు, ఆంజనేయులు, బాలరాజు, మైశయ్య, శ్రీపాల్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం-పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి.

- ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
- మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 06 ( గురునాథం జిల్లా బ్యూరో)
కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్ చౌక్ వద్ద కమిషనర్ రమాదేవి, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు, ఫాగింగ్, మరియు ఫైల్ క్లియరెన్స్ వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.

పట్టణంలోని ప్రధాన రహదారుల శుభ్రత కోసం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో స్వీపింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.పట్టణ పారిశుధ్యం మరియు పచ్చదనం పెంపొందించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఆర్ అండ్ బి రహదారులకు మహర్దశ

- 49 కిలో మీటర్ల సింగిల్ రహదారులకు డబుల్ రోడ్ల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్.
- రూ. 130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషి.
- ఆ రహదారుల పై చెరగని కెప్టెన్ ముద్ర.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 06 ( గురునాథం జిల్లా బ్యూరో)
హుజుర్ నగర్ , కోదాడ నియోజక వర్గాల రహదారులకు మహర్దశ పట్టింది. సింగిల్ రహదారులుగా ఉన్న 49 కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్లుగా చేసేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు పట్టుబట్టి సింగిల్ లైన్ రోడ్లను ను డబుల్ లైన్ రోడ్లు గా మార్చేందుకు చేసిన కృషి ఫలించింది. ఇందుకు గాను పాలనా పరమైన అనుమతులతో పాటు ప్రభుత్వం ఏక కాలంలో మేజర్ డిస్ట్రిక్ రోడ్ ప్లాన్ (ఎం డీ ఆర్) కింద 130 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలలోకి వెలితే హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.62 కోట్లతో 26.50 కి. మీ.ల పొడవున డబల్ రోడ్డు మంజూరు పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఈ నియోజకవర్గంలో 15 గ్రామాలకు ప్రయాణ సౌకర్యం సులువుగా మారనుంది.అదేవిధంగాకోదాడ నియోజకవర్గ పరిధిలో రూ.68 కోట్లతో 22.60 కి. మీ ల పొడవున డబల్ రోడ్డు ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు లభించాయి.తద్వారా నియోజకవర్గంలోని 9 గ్రామాలకు రాక పోకలు సులువు కానున్నాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురనగర్, కోదాడ నియోజకవర్గాల పరిధి లోని సుమారు 49.10 కి. మీ.ల మేర సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ ప్లాన్ (ఎం డీ ఆర్) నిధుల ద్వారా రూ.130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుండి మార్చి 5 న ఉత్తర్వులు జారీ చేసింది.

హుజూర్ నగర్ నియోజకవర్గంలో

రూ.32 కోట్లతో చింతలపాలెం నుండి కిస్టాపురం వరకు 9.20 కి. మీ. ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు.

దీనితో చింతలపాలెం, శోభనాద్రిగూడెం, అడ్లూరు, తమ్మారం, కొత్తూరు, కిస్టాపురం గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదేవిధంగా రామలక్ష్మిపురం నుండి హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వరకు 3.80 కి. మీ ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో రామలక్ష్మిపురం, యర్రారం , హుజూర్ నగర్ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.

రూ.30 కోట్లతో అమరవరం నుండి కొత్త తండ వరకు 5.50 కి. మీ ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో అమరవరం, అంజలిపురం తండ, కొత్తతండ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. గుడుగుంట్ల పాలెం నుండి ఎల్లాపురం వరకు 8.00కి. మీ.ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో గుడుగుంట్ల పాలెం, ముసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. కోదాడ నియోజకవర్గం పరిధిలో రూ.30 కోట్లతో కోదాడ నుండి అనంతగిరి వరకు 6.60 కి. మీ. ల మేర ఏడు మీటర్ల నుండి పది మీటర్ల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కోదాడ, ఖానాపురం, అనంతగిరి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.

రూ.24 కోట్లతో ఎన్ హెచ్ 9 నుండి నేలమర్రి వరకు 10.00 కి. మీ. ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో తాడ్వాయి తండ, తాడ్వాయి, వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.

అదే విదంగా రూ.14 కోట్లతో కాపుగల్లు నుండి దోరకుంట వరకు 6.00 కి. మీ.ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కాపుగల్లు, దోరకుంట ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబందిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే టెండర్లు పిలిచి యుద్ద ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు

## 'ఇంట్లో మీ కోసం ఎదురుచూసే వాళ్ల గురించి ఒక్కసారైనా ఆలోచించారా'..



సోషల్ మీడియాలో వైరల్ అయ్యేందుకు కొంతమంది చేసే పిచ్చి పిచ్చి రీల్స్‌పై ఇటీవలి కాలంలో సీపీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మరో వీడియోను పోస్ట్ చేసిన సజ్జనార్.. లైక్‌ల కోసం ప్రాణాలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఇలా చేస్తే ఇంట్లో కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటని నిలదీశారు. చనిపోయిన తర్వాత రీల్స్ ఎవరూ చూడరని.. కుటుంబాలకు మాత్రం తీరని శోకం మిగులుతుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో భారీగా సబ్‌స్క్రైబర్లు, ఫాలోవర్లను పెంచుకునేందుకు కొంతమంది ఎంతకైనా తెగిస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా.. రీల్స్ చేస్తూ వికృత పోకడలకు తెరలేపుతున్నారు. మరికొందరు భయంకరమైన విన్యాసాలు చేసి.. ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. కొంతమంది అయితే ఏకంగా ప్రాణాలు తీసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. లైక్స్, షేర్ల కోసం ప్రమాదకరమైన స్టంట్లు చేస్తూ.. గాల్లో ప్రాణాలు పెట్టుకుంటున్నారు. ఇలాంటి ధోరణి ఇటీవల పెరిగిపోతుండటంతో.. యువత రకరకాల విన్యాసాలకు తెరలేపుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇలాంటి ఘటనలకు సంబంధించిన వీడియోలను ఎక్స్‌లో పోస్ట్ చేస్తున్న హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ .. తీవ్ర హెచ్చరికలు చేస్తున్నారు. తాజాగా మరో వీడియోను పోస్ట్ చేసిన సీపీ సజ్జనార్ .. ఫాలోయింగ్ కోసం యూత్ చేస్తున్న విపరీత పోకడలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పట్టాలపై పరుగులు తీస్తున్న రైలులో ఉన్న ఓ యువకుడు.. ఆ రైలు డోరు వద్ద వేలాడుతూ భయంకరంగా స్టంట్లు చేస్తున్న ఒక వీడియోను పోస్ట్ చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలని తపన పడే వారికి ఇదో హెచ్చరిక. నడుస్తున్న రైలుకు వేలాడుతూ చేసే ఈ స్టంట్లు చూస్తుంటే.. ప్రాణం మీద తీపి కంటే, ఫోన్లో వచ్చే లైకుల మీద ఆశ ఎక్కువైపోయినట్టుంది. ఇలాంటి తెలివితక్కువ పనుల వల్ల ఆ యువకుడికి దక్కింది ఏంటి. కేవలం ఆస్పత్రి బెడ్ లేదా అంతిమయాత్రే కదా. మీ పిచ్చి విన్యాసాలకు ప్రాణం పోయే వరకు ఆగుతారా. ఇంట్లో మీ కోసం ఎదురుచూసే వాళ్ల గురించి కనీసం ఒక్కసారైనా ఆలోచించారా. లైకుల కోసం లైఫ్ రిస్క్ చేసేంత పిచ్చి వద్దు. ప్రాణం పోయాక ఆ రీల్స్ ఎవరూ చూడరు.. మీ కుటుంబం మాత్రం జీవితాంతం కన్నీళ్లు పెడుతుంది' అని ట్వీట్ చేశారు. ఇలాంటి చర్యలు చూస్తుంటే యూత్‌కు ప్రాణం మీద ఇష్టం కంటే.. సోషల్ మీడియాలో వచ్చే లైక్‌ల మీద ఆశ ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోందని వీసీ సజ్జనార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. యువత తన పిచ్చి స్టంట్లకు ప్రాణం పోయే వరకు వేచి చూస్తుందా అని నిలదీశారు. వారి కోసం ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు వేయి కళ్లతో ఎదురుచూస్తారని.. అలాంటి వారి గురించి ఒక్క క్షణం ఆలోచించినా.. ఇలాంటి పనులు చేయరని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఉగాదికే 'ఉస్తాద్ భగత్ సింగ్'


ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి సంబంధించి తాజా విడుదల తేదీ మార్పు కేవలం ఒక సాధారణ ప్రకటన మాత్రమే కాదు, ఇది టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రాబోయే సునామీకి సంకేతంగా మారుతోంది. మార్చి 19వ తేదీని ఎంచుకోవడం వెనుక చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ చాలా పెద్ద వ్యూహాన్నే అమలు చేస్తోంది, ఎందుకంటే ఉగాది పండుగ సెలవుల వల్ల వచ్చే లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ ఈ సినిమా వసూళ్లపై భారీ ప్రభావాన్ని చూపనుంది. యశ్ నటించాల్సిన 'టాక్సిక్' వాయిదా పడటం ఈ చిత్రానికి ఒక రకంగా కలిసొచ్చిందనే చెప్పాలి, దీనివల్ల థియేటర్ల లభ్యత పెరగడమే కాకుండా సోలో రిలీజ్ దొరికే అవకాశం మెండుగా ఉంది. హరీష్ శంకర్ ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్‌ను కేవలం పోలీస్ ఆఫీసర్‌గా మాత్రమే కాకుండా, సామాజిక అంశాలపై గళమెత్తే ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా కూడా చూపిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. శ్రీలీల తనదైన డ్యాన్స్ స్టెప్పులతో, రాశి ఖన్నా తన నటనతో ఈ చిత్రానికి గ్లామర్ మరియు ఎమోషన్ రెండింటినీ జోడించబోతున్నారు. ముఖ్యంగా పార్థిబన్ మరియు కె.ఎస్. రవికుమార్ వంటి కోలీవుడ్ దిగ్గజాలను ఈ ప్రాజెక్టులోకి తీసుకోవడం వల్ల సినిమాకు పాన్-ఇండియా అప్పీల్ కూడా పెరిగింది. దేవిశ్రీ ప్రసాద్ గతంలో 'గబ్బర్ సింగ్'కు అందించిన చార్ట్ బస్టర్ ఆల్బమ్ తరహాలోనే, ఇందులో కూడా మాస్ పల్స్ తెలిసిన ట్యూన్స్‌ను అందించగా, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. 'దేఖ్ లేంగే సాలా' పాటలోని పవన్ మేనరిజమ్స్ మరియు గన్ పట్టుకున్న స్టైల్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి, ఇది సినిమా ఓపెనింగ్స్ విషయంలో కొత్త రికార్డులను సృష్టించేలా కనిపిస్తోంది. గత చిత్రం 'హ+' సాధించిన రూ. 300 కోట్ల వసూళ్లను అధిగమించి, ఈసారి లాభాల బాటలో పయనించాలని అటు అభిమానులు, ఇటు బయ్యర్లు అత్యంత ఆశక్తితో ఎదురుచూస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా త్వరలోనే భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణలోని ఒక ప్రముఖ నగరంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినిమా షూటింగ్ దాదాపు పూర్తయి ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండటంతో, టెక్నికల్ టీమ్ విజువల్ ఎఫెక్ట్స్ మరియు కలర్ గ్రేడింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. గబ్బర్ సింగ్ సృష్టించిన మ్యాజిక్‌ను మళ్ళీ రిపీట్ చేస్తూ, హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్‌లోని వింటేజ్ ఎనర్జీని పూర్తిస్థాయిలో వాడుకున్నారని సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కళ్యాణ్ తన అభిమానుల కోసం ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొంటారా లేదా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రం కేవలం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గానే కాకుండా, ప్రస్తుత సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా కొన్ని పవర్‌ఫుల్ డైలాగులతో కూడి ఉంటుందని సమాచారం. ఉగాది పండుగ పూట పవర్ స్టార్ విశ్వరూపం చూడాలని వేచి చూస్తున్న అభిమానులకు, ఈ ఒక వారం ముందుగా విడుదల కావడం అన్నది నిజంగానే ఒక పెద్ద గిఫ్ట్ అని చెప్పవచ్చు. బాక్సాఫీస్ దగ్గర 'ఉస్తాద్ భగత్ సింగ్' ఏ స్థాయి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# అచ్చియ్యమ్మ కోసం 'పెద్ది' స్పెషల్ వీడియో..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరియు ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకముగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' గురించి ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో మరియు సోషల్ మీడియా వేదికల్లో ఒక రేంజ్ లో చర్చ జరుగుతుండగా, తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన అప్డేట్ అభిమానుల్లో పూనకాలు తెప్పిస్తోంది. గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన రామ్ చరణ్ మార్కెట్ స్థాయిని దృష్టిలో ఉంచుకుని దర్శకుడు బుచ్చిబాబు ఒక పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాను ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కిస్తుండటమే కాకుండా, ఇందులో ప్రతి పాత్రను అత్యంత సహజంగా మరియు పవర్ ఫుల్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో భాగంగానే జాన్వీ కపూర్ పోషిస్తున్న అచ్చియ్యమ్మ పాత్ర తాలూకు విశేషాలు ఇప్పుడు అందరినీ మంత్రముగ్ధులను చేస్తున్నాయి. శ్రీదేవి తనయగా టాలీవుడ్‌లోకి ఘనంగా అడుగుపెట్టిన జాన్వీ, తన తొలి తెలుగు చిత్రంలోనే ఇంతటి వైవిధ్యమైన, పల్లెటూరి నెటివిటీ ఉన్న పాత్రను ఎంచుకోవడం ఆమె సాహసోపేతమైన నిర్ణయమని చెప్పవచ్చు, అందుకే మార్చి 6న ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ప్రత్యేక బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలో ఆమె మేకప్ లేకుండా సహజ సిద్ధమైన అందంతో మెరిసిపోతూ అచ్చియ్యమ్మగా జీవించేస్తున్న తీరు చూస్తుంటే ప్రేక్షకులు ఫిదా అయిపోతున్నారు. సాధారణంగా గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి బోనీ కపూర్ గర్వపడేలా చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, బుచ్చిబాబు విజన్ లో ఒక అపురూపమైన పాత్రను పోషిస్తోందని, ముఖ్యంగా ఆమె కళ్లు మరియు ముక్కుపుడక లేకుండానే కనిపించే ఆ రూపం వెండితెరపై ఒక అద్భుత దృశ్యకావ్యంలా ఉంటుందని యూనిట్ సభ్యులు చెబుతుండటం సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చుతోంది. ఏఆర్ రెహమాన్ అందించిన 'చికిరి చికిరి' అనే సాంగ్ ప్రోమోలో ఆమె వేసిన స్టెప్పులు మరియు ఆ పాటలోని మాస్ రిథమ్ ఇప్పటికే కుర్రకారును ఉర్రూతలూగిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఆమె సౌత్ ఇండియాలో టాప్ హీరోయిన్ రేసులో దూసుకుపోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టును వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట్ సతీష్ కిలారు నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ వంటి దిగ్గజ సంస్థల సహకారం ఉండటం వల్ల నిర్మాణ విలువలు ఎక్కడా తగ్గకుండా హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్టుగా సినిమా రూపుదిద్దుకుంటోంది. సినిమాటోగ్రాఫర్ రత్నవేలు తన కెమెరా మ్యాజిక్ తో కోస్తా తీర ప్రాంత అందాలను మరియు రామ్ చరణ్ రఫ్ లుక్ ను అద్భుతంగా బంధిస్తుండగా, అవినాష్ కొల్లా ఆర్ట్ వర్క్ సినిమాకు ఒక వింటేజ్ లుక్ ను తీసుకురాబోతోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా బలమైన భావోద్వేగాలు కలిగిన ఈ కథలో చరణ్ పల్లెటూరి యువకుడిగా, ఒక గెట్టి క్రీడాకారుడిగా సరికొత్త బాడీ లాంగ్వేజ్‌తో కనిపిస్తారని, అతని పెర్ఫార్మెన్స్ కెరీర్ లోనే మైలురాయిగా నిలిచిపోతుందని ఇన్సైడ్ టాక్ వినిపిస్తోంది. ఇక ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా ఐదు భాషల్లో భారీ ఎత్తున విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించడం ఖాయమని అటు ఇండస్ట్రీ వర్గాలు ఇటు అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు కానుకగా రాబోయే టీజర్ లేదా గ్లింప్స్ గురించి భారీ లీకులు అందుతుండటంతో సోషల్ మీడియాలో 'పెద్ది' ట్యాగ్ ఇప్పుడే ట్రెండింగ్ లోకి వచ్చేసింది. టాలీవుడ్ లో ప్రస్తుతం సెట్స్ పై ఉన్న మోస్ట్ యాంటిసిపేటెడ్ చిత్రాల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా, కేవలం ఒక కమర్షియల్ ఎంటర్టైనర్ లా కాకుండా ఒక క్లాసిక్ ఫిల్మ్ గా మిగిలిపోయేలా బుచ్చిబాబు ప్రతి ఫ్రేమ్ ని చెక్కుతున్నారని, ముఖ్యంగా రామ్ చరణ్ మరియు జాన్వీ కపూర్ మధ్య ఉండే కెమిస్ట్రీ మరియు ఆ పల్లెటూరి ప్రేమకథ ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది. ఈ క్రమంలోనే జాన్వీ కపూర్ కి సంబంధించిన ఈ లేటెస్ట్ వీడియో ఆమె కెరీర్ లోనే బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అని, అచ్చియ్యమ్మ అనే పేరు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని బుచ్చిబాబు తన పోస్ట్ ద్వారా చెప్పడం ద్వారా సినిమాలోని ఎమోషనల్ వెయిట్ ఎంత ఉంటుందో అర్థమవుతోంది. పక్కా లోకల్ నేటివిటీని గ్లోబల్ క్వాలిటీతో చూపిస్తూ, సంగీత మాంత్రికుడు రెహమాన్ తన బాణీలతో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తున్న ఈ జర్నీలో ప్రతి అప్డేట్ ఒక సంచలనంగా మారుతోంది. మొత్తానికి 'పెద్ది' చిత్రం 2026 వేసవిని టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర అత్యంత వేడెక్కించేలా ప్లాన్ చేస్తోంది.



# సంక్రాంతి బరిలో.. బాబాయ్ – అబ్బాయి !





రానున్న సంక్రాంతికి థియేటర్లకు రాబోతున్న సినిమాల విషయంలో ఓ అరుదైన ఆసక్తికరమైన పోరు ఉండనుంది. టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్ అంటేనే భారీ చిత్రాల వేదిక. వచ్చే 2027 సంక్రాంతి పోరు అప్పుడే సినీ వర్గాల్లో సెగలు పుట్టిస్తోంది. ఈసారి బాక్సాఫీస్ వద్ద నందమూరి వర్సెస్ నందమూరి అన్నట్లుగా ఒక ఆసక్తికరమైన పోరు నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బాబాయ్ నందమూరి బాలకృష్ణ, అబ్బాయి కళ్యాణ్ రామ్ సినిమాలు ఒకేసారి బరిలోకి దిగుతుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ రేకెత్తుతోంది. నటసింహ బాలకృష్ణ , మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో ఒక క్రేజీ ప్రాజెక్ట్ సిద్ధమవుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వీరసింహారెడ్డి' సంక్రాంతి విజేతగా నిలిచిన నేపథ్యంలో, ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ శరవేగంగా పనులు పూర్తి చేస్తోంది.

మరోవైపు, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ , నందమూరి కళ్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ చిత్రం కూడా అదే సమయానికి సిద్ధమవుతోంది. వినోదానికి పెద్దపీట వేసే అనిల్ రావిపూడి, ఈ సినిమాను కూడా ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రేజీ మల్టీస్టారర్ కూడా సంక్రాంతి రేసులో నిలవడంతో నందమూరి అభిమానుల మధ్య ఒక విలక్షణమైన పోటీ వాతావరణం కనిపిస్తోంది. ఈ బాక్సాఫీస్ వార్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ పాత్ర కీలకం కానుంది. తన అన్న కళ్యాణ్ రామ్ సినిమాలకు ఎప్పుడూ వెన్నుదన్నుగా నిలిచే తారక్, ఈ సినిమా ప్రమోషన్లలో కూడా పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ ఎన్టీఆర్ ఈ చిత్రానికి చీఫ్ గెస్టుగా వస్తే, సినిమా హైప్ అమాంతం పెరగడం ఖాయం. ఒక పక్క బాబాయ్ సినిమా, మరోపక్క అన్నయ్య సినిమా కావడంతో తారక్ ఫ్యాన్స్ మద్దతు ఎటువైపు ఉంటుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

సాధారణంగా పండగ సీజన్‌లో పెద్ద సినిమాలు పోటీ పడటం సహజమే అయినా, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు హీరోలు తలపడటం విశేషం. ఇది నందమూరి అభిమానులను రెండు వర్గాలుగా విభజిస్తుందా లేక రెండు సినిమాలను ఆదరిస్తారా అనేది వేచి చూడాలి. ఏదేమైనా 2027 సంక్రాంతి మాత్రం తెలుగు సినీ ప్రియులకు ఒక స్పెషల్ బాక్సాఫీస్ విందును అందించబోతోంది.